కోవిడ్-19 వాక్సిన్

# వాస్తవాలు తెలుసుకోండి.

ఇప్పుడు పెద్దలు, పిల్లలు మరియు శిశువులకు అందుబాటులో ఉంది

మీ బిడ్డను రక్షించండి. మీ కమ్యూనిటీని రక్షించండి.

## తమ కోవిడ్-19 వ్యాక్సిన్లను ఎప్పటికప్పుటు తీసుకున్నప్పుడు పిల్లలు మరియు యువజనులు అత్యంత సురక్షితంగా ఉంటారు.

కోవిడ్-19 రాకుండా వాక్సిన్ పిల్లలు మరియు యువజనులతో సహా ప్రతి ఒక్కరినీ రక్షిస్తుంది. పిల్లలు మరియు యువజనులు అనారోగ్యం పొందితే వారు తీవ్రమైన అనారోగ్యం పాలుకాకుండా కూడా వాక్సిన్ నివారిస్తుంది.

చాలా సులభంగా వ్యాప్తించే మరియు ఎక్కువ తీవ్రమైన లక్షణాలను కలిగించే కొత్త కోవిడ్-19 రకాలు ఉన్నాయి.  రకాలకు వ్యతిరేకంగా వ్యాక్సిన్లు కాపాడుతాయి.



## సురక్షితం మరియు ప్రభావవంతం

- యు.ఎస్. చరిత్రలో మరే వాక్సిన్ దాని సురక్షిత గురించి ఇంతగా పరీక్షించబడలేదు.
- ఈ వాక్సిన్ వివిధ జాతులు, తెగలు మరియు వయస్సుల వారితో సహా పిల్లలు మరియు యువజనులు మరియు పెద్దలకు సురక్షితమైనదిగా రుజువు చేయబడింది.
- కోవిడ్-19 వ్యాక్సిన్లు యుక్తవయస్సును లేదా భవిష్యత్ పునరుత్పత్తిని ప్రభావితం చేయవు. వ్యాక్సిన్లు మీ బిడ్డకు ఏదో ఒకరోజు తన సొంత బిడ్డలను పొందలేకుండా చేయదు.

## పిల్లలు మరియు యువజనులకు వాక్సిన్ వేయించడం అనేది మొత్తం సముదాయాన్ని రక్షిస్తుంది.

తమ కోవిడ్-19 వాక్సిన్లు ఎప్పటికప్పుడు వేయించుకుంటూ ఉండే వ్యక్తులు వైరస్‌ను ఇతరులకు వ్యాపింపజేసే అవకాశం తక్కువ. అర్హత ఉన్న పిల్లలకు వాక్సిన్ వేయిస్తే, అది వీరిని రక్షిస్తుంది:

- ఇంకా వాక్సిన్ వేయించుకోని వారి స్నేహితులను మరియు కుటుంబ సభ్యులను.
- కోవిడ్-19 నుండి తీవ్రమైన అనారోగ్యం పొందడానికి అధిక ప్రమాదావకాశం ఉన్న వృద్ధులు మరియు కొన్ని వైద్య పరిస్థితులు ఉన్న వ్యక్తులను.

ఎక్కువ మంది పిల్లలు మరియు పెద్దలు వాక్సిన్ తీసుకుంటే, స్కూళ్లు మరియు వ్యాపారాలను తెరిచి ఉంచడం కూడా సులభం అవుతుంది.

## ప్రతి ఒక్కరికీ ఉచితం

- మీరు మరియు మీ బిడ్డ వలస స్థితి తో సంబంధం లేకుండా ఉచిత వాక్సిన్ పొందగలరు.
- ఉచిత వాక్సిన్ పొందడానికి మీరు లేదా మీ బిడ్డ గుర్తింపు చూపవలసిన లేదా ఆరోగ్య బీమా కలిగి ఉండాల్సిన అవసరం లేదు.

NRC-RIM
National Resource Center for Refugees, Immigrants, and Migrants

# ఏమి ఆశించవచ్చు



మీ బిడ్డ తన COVID-19 వ్యాక్సిన్లు ఎప్పటికప్పుడు తీసుకుంటూ ఉన్నప్పుడు, వారు స్కూలుకు హాజరవుతున్నప్పుడు, క్రీడలు ఆడుతున్నప్పుడు మరియు స్నేహితులు మరియు కుటుంబ సభ్యులను సందర్శించేటప్పుడు సురక్షితంగా ఉంటారు. ఎప్పటికప్పుడు తీసుకుంటూ ఉండటం అంటే రెండు-మోతాదుల వ్యాక్సిన్‌లో రెండు మోతాదులను తీసుకోవడం మరియు వాటికి అర్హతగల ఏవైనా బూస్టర్ మోతాదులను తీసుకోవడం అని అర్థం.

అపాయింట్‌మెంట్ సమయంలో:



- మీ బిడ్డకు నర్సు లేదా డాక్టరు వాక్సిన్ ఇవ్వడానికి ముందు, వారు దాని గురించి మీకు చెప్తారు, మీ బిడ్డ వైద్య చరిత్రను సమీక్షిస్తారు మరియు మీకు ఏవైనా ప్రశ్నలున్నాయా అని అడుగుతారు.
- మీ బిడ్డకు అలర్జీ కలగలేదని సునిశ్చితం చేసుకోవడానికి వాక్సిన్ తీసుకున్న తర్వాత వారు 15-30 నిమిషాలు అక్కడే ఉండవలసి ఉంటుంది.

## స్వల్ప పార్శ్వప్రభావాలు సాధారణమే

పార్శ్వప్రభావాలు కలగడం అంటే మీ బిడ్డకు కోవిడ్-19 ఉందని అర్థం కాదు.

పార్శ్వప్రభావాలు కలగడం అంటే వాక్సిన్ మీ బిడ్డ శరీరానికి కోవిడ్-19 తో పోరాడటం ఎలాగో నేర్పిస్తున్నది అని అర్థం.

స్వల్ప పార్శ్వప్రభావాలలో ఇవి ఉండవచ్చు:

- ☐ చేతిపై వాక్సిన్ ఇచ్చిన చోట నొప్పి లేదా వాపు
- ☐ అలసట
- ☐ తలనొప్పి
- ☐ కండరాల నొప్పి
- ☐ చలితెరలు
- ☐ జ్వరం
- ☐ వికారం



## తీవ్రమైన పార్శ్వప్రభావాలు చాలా అరుదు

వాక్సిన్లు సురక్షితమైనవి. వ్యాక్సిన్ వలన కంటే కోవిడ్-19 వలన మీ బిడ్డకు తీవ్రమైన సమస్యలు కలిగే అవకాశం చాలా ఎక్కువ.

చిన్న సంఖ్యలో యువజనులు గుండె శోధ (మయోకార్డిటిస్ లేదా పెరికార్డిటిస్ అనబడే) లేదా రక్తం గడ్డలు ఏర్పడటం లాంటి పార్శ్వప్రభావాలను అనుభవించారు.

- తీవ్ర పార్శ్వప్రభావాలు అత్యంత అరుదు
- తీవ్ర పార్శ్వప్రభావాలు నయం చేయదగినవి మరియు వాటిని పొందిన అత్యధికులు నయం అయ్యారు
- వాక్సిన్ వలన కలిగే ప్రమాదావకాశం కంటే దాని ప్రయోజనం ఎక్కువ

## మరింత సమాచారం కొరకు మీ డాక్టరును అడగండి

కోవిడ్-19 వాక్సిన్లు మరియు మీ బిడ్డకు అవసరం కావచ్చునే ఇతర వాక్సిన్ల గురించి తెలుసుకోవడానికి మీ బిడ్డ డాక్టరు లేదా నర్సుతో మాట్లాడండి.

NRC-RIM
National Resource Center for Refugees, Immigrants, and Migrants

మరింత సమాచారం కోసం: cdc.gov/coronavirus